


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

## సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- పొంది **మరచిన** వాడు - అజ్ఞాని

  పొంది **బోధించే**వాడు - విజ్ఞాని

  పొంది **'ఊరక'** ఉన్నవాడు - జ్ఞాని.

పుట్టకముందు - **మల మూత్రాల** మధ్య పెరుగుతాడు.

మరణించాక - **చితి మంటల** మధ్య కాలుతాడు.

మధ్యలో - **నేను, నాది** ల మధ్యలో నలుగుతాడు.

- తనువు - **ద్వైతం** (కర్మయోగం)

  మనస్సు - **విశిష్టాద్వైతం** (భక్తియోగం)

  ఆత్మ - **అద్వైతం** (జ్ఞానయోగం)

  మూడు తత్వాల సమిష్టి - ప్రతి మనిషి.

కర్మ యోగి **'కర్త నేను కాదు'** అంటాడు.

భక్తి యోగి ' **భగవదిచ్ఛ**' అంటాడు.

జ్ఞాన యోగి **'నాకేమీ తెలియదు'** అంటాడు.

ఈ మూడింటి అర్థం **ఒక్కటే**.